


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్


## దసరా నవరాత్రి ఉత్సవాలకు
# పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసరలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించిన కలెక్టర్‌కు దేవస్థానం అర్చకులు ఆశీర్వచనం అందించి, సాంప్రదాయరీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ పరిసరాలను అధికారులు, పూజారులతో కలిసి పరిశీలించారు.



దసరా నవరాత్రి ఉత్సవాలలో భారీగా భక్తులు

తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని సూచించారు. క్యూ లైన్లు, వి ఐ పి క్యూ లైన్స్, అక్షరాభ్యాసం మండపాలు, దర్శనం, లడ్డు కౌంటర్లు, సీసీటీవీ కెమెరాలు, అన్నదానం, తాగునీరు, వసతి వంటి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, సెక్యూరిటీ, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

మిగితా.. 2లో

# దొంగిలించిన సామాన్లు స్వాధీనం

**సోన్, సెప్టెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని బ్రాహ్మణ మఠంలో ఇటీవల దొంగ తనం జరిగింది. గురువారం సోన్ పోలీసులు దొంగలను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రెస్ మీట్ లో ఏఎస్పి రాజేష్ మీనా తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివరాత్రి సేనాపతి గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ( మిగితా...2లో )




## మేదరుల జీవనాధారరా
# వేదురే
**- ఎఫ్ డి ఓ రామ్మోహన్**

**జన్నారం, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

మేదరుల జీవనాధారం వెదురేనని, ఇదే పని పై ఎప్పటికీ ఆధారపడి ఉండకూడదని, ఇతర పనుల వైపు దృష్టి సారిస్తే జీవితాలు మరింత బాగుపడటానికి అవకాశం ఉంటుందని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు. గురువారం జన్నారం మహేంద్ర సంఘం భవనంలో జరిగిన ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకల్లో ఎఫ్డిఓ రామ్మోహన్, ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, శ్రీధర్ చారి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, బిజెపి మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావులు పాల్గొన్నారు. వారిని సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ రోజురోజుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవుల సంరక్షణకు పగడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అడవులను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మేదరులు వెదురుతో బుట్టలు అల్లుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకుంటూ పొట్ట పోసుకుంటున్న విషయం తనకు తెలుసని, అలాంటి వారిని తాము ఎలాంటి ఇబ్బందులు పెట్టడం జరగదు, కానీ సొసైటీలు ఏర్పాటు చేసుకుంటే వాటి ద్వారా వెదురును సరఫరా చేస్తామని, దీంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మేదరులు వెదురుతో తయారుచేసిన రకరకాల వస్తువులు చూడటానికి ఎంతో అందంగా ఉంటాయని, చాలా చోట్ల వెదురుతో తయారుచేసిన వస్తువులను చూసానని అన్నారు. ముందుగా స్థానిక రామాలయం నుంచి బస్టాండ్ వరకు వెదురు మొక్కలను చేత పట్టుకొని జై మేధరన్న జై జై మేధరన్న అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు ఎమ్మార్ నరసింగరావు జెండాను ఆవిష్కరించారు. అలాగే అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ వేడుకల్లో మహేంద్ర యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి



నగురు శ్రీకాంత్, మండల సంఘం నాయకులు కోడి జుట్టూ రాజన్న, చిలువేరి నర్సయ్య, పిల్లి మల్లయ్య, సంధ కృష్ణ, పర్ల శంకర్, ఒడిపల్లి రాములు, సూరనేని కొండయ్య, పోతు సురేష్, పర్ల కనకయ్య, వివిధ గ్రామాలకు చెందిన మేదర్లు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో జరిగిన విశ్వకర్మ జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. విశ్వకర్మల ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయమై కలెక్టర్ కు సిఫారసు చేస్తానని తెలిపారు. ఆధునిక యంత్రాల వలన వండ్రంగి కుల వృత్తులు దూరమయ్యాయన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విషయంలో తగిన ప్రాధాన్యత కల్పించే విషయంలో కృషి చేస్తానని తెలిపారు.





అన్నిరంగాల్లో మరాఠి విశ్వకర్మలు అభివృద్ధి చెందాలన్నారు.కులస్తులలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానన్నారు.విశ్వకర్మలకు ఏ చిన్న కష్టమొచ్చినా తన అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆలయ మఠాధిపతి యోగానంద సరస్వతి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, కలాల శ్రీనివాస, సంజయ్ గుండావార్, మునిగేలా విట్టల్, లోక ప్రవీణ్ రెడ్డి, తమ్మల చందు, ఇందర్ వామన్, మినుకు నారాయణ రెడ్డి, మహేందర్,తిప్పిరెడ్డి విట్టల్ రెడ్డి, డేర్ కృష్ణా రెడ్డి, ఉమా మహేశ్వరి,గంగ మణి, రమ, విశ్వకర్మ మరాఠీ వడ్రంగి సంఘ అధ్యక్షుడు జాన్వె సంతోష్,ప్రధాన కార్యదర్శి దిలీప్, నాయకులు కయార్కర్ విలాస్, లాం0డె. విలాస్,గౌకార్ హన్మాండ్లు,గౌకార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్ళు
## పారదర్శకంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సెప్టెంబర్18,సూర్య మేజర్ న్యూస్ :**

పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర (ఎంఎస్‌పి) కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా



వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఎడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై విధించిన నిషేధాన్ని ఖండించిన

## వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొమురం భీం జిల్లా శాఖ

**కాగజ్నగర్, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలోకి విలేకరులు రావద్దని ప్రజాస్వామ్యంలో నాలుగవ పిల్లర్ అయినటువంటి జర్నలిస్టులపై నిషేధం విధించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన పాత్రికేయులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న,కార్యదర్శి వంగరి ప్రవీన్‌లు ఒమాట్లాడుతూ విలేకరులకు ఏ సమస్య వచ్చినా యూనియన్లకు అతీతంగా సంఘటితంగా పోరాడాలని అందుకు మేము సిద్ధంగా ఉన్నామని, జర్నలిస్టులు ఐక్యకంగా ఇలాంటి వాటిని ప్రతిఘటించాల్సిన అవసరం



ఎంతైనా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమరంభీం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు ఫయాజ్,జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్,జాయింట్ సెక్రటరీ తాజ్,సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

లైటింగ్, పార్కింగ్, పూల అలంకరణ, పెయింటింగ్, నిరంతరం సానిటేషన్, మొబైల్ టాయిలెట్, వైద్య శిబిరం, పోలీస్ సెక్యూరిటీ, గోదావరి ఘాట్స్ వద్ద సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని



అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రహదారులను తక్షణం మరమ్మతులు చేయడంతో పాటు, ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్, దసరా నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పటాక్, ఏ ఎం సి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సబ్ కలెక్టర్, ఆలయ ప్రత్యేక అధికారి సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజని దేవి, డిపి ఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవనచంద్రతో పోలీస్, ఫైర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు భూషణ్ పాండే జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేతిలో మీదుగా ఉత్తమ అధ్యాపక అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పొందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన అధ్యాపకుడిని కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.

## దొంగిలించిన సామాన్లు స్వాధీనం

**మొదటి పేజీ తరువాయి...**

జల్సాలకు అలవాటు పడ్డ సేనాపతి మఠం లోని అతి పురాతన వస్తువులైన వంట సామానులను (గంగళం, ఇత్తడి బిందెలు,తాంబూలం, భోగణాలు) తాళం పగలగొట్టి ప్రతిరోజు ఒక వస్తువు దొంగిలించాడని తెలిపారు. ఇట్టి సొత్తును గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకునేవాడని తెలిపారు. అనుమానించిన పోలీసులు అతన్ని విచారించగా నేరం ఒప్పుకున్నాడని తెలిపారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రెస్ మీట్‌లో ఎస్సై గోపి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: డీపీవో

**మామడ, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**



గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మామడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో పర్యటించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కార్యదర్శికి సూచించారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఉదారత చాటుకున్న యూత్ సభ్యులు

**సారంగాపూర్,సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన యూత్ సభ్యులు గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేసి ఉదరాత ను చాటుకున్నారు.ఇటీవల గ్రామంలో నిర్వహించిన ఉట్టి కొట్టె




కార్యక్రమంలో బహుమానంగా వచ్చిన డబ్బులతో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాము,రవి,దేవేందర్,ప్రవీణ్,సాగర్, రవి,రాములు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 సం. జైలు శిక్ష

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

మైనర్ బాలిక ను అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి ఫోక్సొ కేసు కింద 20 సం. జైలు శిక్ష మరియు 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని ఓ మండలానికి చెందిన బాధిత మైనర్ బాలిక(8 సం.) తన అమ్మ తో పాటు అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది, వీరి ఇంటి పరిసర ప్రాంతంలో ఉండే మరప రామేశ్వర్ వయసు (23 సం., తండ్రి:దేవరావు ) అనే వ్యక్తి సదరు బాలిక కు 10-12-2023 న మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక తనకు కడుపునొప్పి విపరీతంగా వస్తుందని తన తల్లికి 12-12-2023 న తెలపటంతో,




బాలికను అడుగగా తనపై జరిగిన లైంగిక దాడికి సంబంధించిన వివరాలు తెలిపింది. ఇట్టి వివరాలతో బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జైనూర్ పోలీస్ స్టేషన్‌లో 12-12-2023 న ఫిర్యాదు చేయగా అప్పటి జైనూర్ ఎస్.ఐ ఎన్.సందీప్ (మొదటి ఐ.ఓ) కేసు నమోదు చేసి, (రెండవ ఐ.ఓ ఎం.వెంకటరమణ డిఎస్పీ, ఆసిఫాబాద్ సబ్ డివిజన్) దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పి.పీ జగన్మోహన్ రావు, సీ.డీ.ఓ అండ్ లైజనింగ్ ఆఫీసర్ పీ.రాంసింగ్ ఏ.ఎస్.ఐ సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడు రామేశ్వర్ కు 20 సం. రాల జైలు శిక్ష మరియు 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు.కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత డిఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్,జైనూర్ సిఐ రమేష్, జైనూర్ ఎస్సై రవికుమార్,కోర్టు పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు.

## భారతీయ విప్లవకారుడు మదన్ లాల్ ధింగ్రా జయంతి వేడుకలు

**మందమర్రి, సెప్టెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్.**




వలసవాద వ్యతిరేక కార్యకర్తగా భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవకారులలో ఒకరుగా గుర్తింపు పొందిన భారతీయ విప్లవకారుడు మదన్ లాల్ ధింగ్రా జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ కార్గిల్ యుద్ధ వీరుడు, ప్రస్తుత సింగరేణి ఎస్అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్ ఆధ్వర్యంలో మదన్ లాల్ ధింగ్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ కార్గిల్ సైనికుడు రాజేష్ పివ్వాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పురుషోత్తంలు మాట్లాడుతూ వలసవాద వ్యతిరేక కార్యకర్తగా మదన్‌లాల్ ధింగ్రా భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవకారులలో ఒకరిగా గుర్తింపు పొందారని తెలిపారు. మదన్ లాల్‌ధింగ్రా 18సెప్టెంబర్ 1883న భారతదేశంలోని అమృతసర్‌లో విద్యావంతులు, సంపన్నమైన పంజాబీ కుటుంబంలో జన్మించాడని, అతనివిద్యాభ్యాసం విదేశాలలో పూర్తి చేశారన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటున్న వినాయక్ దామోదర్ సావర్కర్, శ్యామ్‌జీ కృష్ణవర్మ లతో పరిచయం కాగా వారి ప్రోత్సాహంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు. నా మాతృ భూమికి నేను నా రక్తాన్ని తప్ప మరేమీ ఇవ్వలేను అని వందే మాతరం అంటూ ఉరిశిక్షకు సిద్ధపడి భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి జాతీయతావాదులకు దింగ్రా స్ఫూర్తిగా నిలిచాడన్నారు. స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న మదన్ లాల్ ధింగ్రాను నాటి బ్రిటిష్ ప్రభుత్వం హత్య నేరంలో అరెస్టు చేసి 17 ఆగస్టు 1901 సంవత్సరంలో ఉరి శిక్ష విధించారన్నారు. ఆయన మరణానంతరం నాటి ప్రభుత్వం అతని జ్ఞాపకార్థంతో పోస్టల్ స్టాంపును సైతం విడుదల చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాలను, పోరాటాలు, త్యాగాలను విద్యార్థులు స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ శ్రీనివాస్, పి తిరుపతిరెడ్డి, వై సుధాకర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువులు వద్దు

**- వెదురు వస్తువులు ముద్దు - నిర్మల్ జిల్లాలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం**

ప్రభుత్వ పథకాలలో వేం ధా రం ల కం





**నిర్మల్ సూర్య మేజర్ న్యూస్ :**
గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పిఆర్టీయు భవన్‌లో జిల్లా అధ్యకుడు సిలివేరి లక్ష్మీ నర్సయ్య అధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మేదరి కులస్తులు వారి కుల దైవం అయిన కంకలమ్మ కు పూజ చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ, మేదరులు అన్నీ రంగాల్లో వెనుకబడ్డారని,దుర్బర జీవితాన్ని గడుపుతున్నారని, అవకాశాలు కల్పించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ జాబితాలో మహేంద్రులు ఉన్నారని, ఉమ్మడి రాష్ట్రాల్లో బీసీ ఏలో ఉన్నార న్నారు. తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్యవసరాల వలే వెదురు వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటివి తయారు చేసే కార్మికులను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వస్తువులకు బదులు వెదురు వస్తువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరే దశరథ్, రాష్ట్ర, జిల్లా నాయకులు మదిరె కృష్ణ మోహన్,రామ్మోహన్, ఏనుగందుల రాజేందర్, ఎనుగందుల రాజన్న, మదిరె శ్రీనివాస్,కనికరం శేఖర్,బొమ్మిడి మహేశ్వర్, కనికరం రవి, ఊరే రాజేశ్వర్, మదిరె మురళి,ఎనుగందుల వెంకటేష్,బొమ్మిడి రాజేందర్, పిల్లి సాయి కుమార్, మేదరి కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ లను తొలగించడం అన్యాయం

**- జామిడి సొసైటీ చైర్మన్ గితే సూర్యకాంత్**

**ఇచ్చోడ, సెప్టెంబర్18చసూర్య మేజర్ న్యూస్**
పి ఎ సి ఎస్ చైర్మన్ల గడువు ముగియడంతో ఎన్నికలు పెట్టకుండా ఎన్నికల పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదు అందుకు ప్రభుత్వం తన అధికారంతో కొన్ని నెలలు పర్సన్ ఇంచార్జులుగా నియమించే అధికారం ప్రభుత్వానికి ఉంది కానీ జిల్లాలో ఉన్న పీఏసిఎస్ చైర్మన్లలో కొంతమందికి మాత్రమే తొలగించడం జరిగిందని , రాజకీయ దురు దేశంతోనే చైర్మన్‌గా నను తొలగించారని ఇచ్చోడ మండలంలోని పిఎసిఎస్ చైర్మన్ జామిడీ గితే



సూర్యకాంత్ అన్నారు. గురువారం న ఇచ్చోడ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా సహకార అధికారి మోహన్ గ మీడియా ప్రకటనలలో యూరియా మరియు వ్యవసాయ పరికరాలలో అవతకతలు జరిగినందుకు వెటు వేస్తున్నామన్నడం సబబు కాదు అన్నారు.జామిడి పిఎసిఎస్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు.నేను బిజెపి నాయకుడు కావడం వల్లనే ఆరోపణలతో తొలగించడం సమంజము కాదన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుండి సొసైటీ చైర్మన్‌గా కనీస వేతనం కూడా తీసుకాకుండా,రైతులకు సేవలు అందించానన్నారు.లేనిపోని ఆరోపణలు వద్దు ఎన్నికలు పెడితే ప్రజలుమళ్ళీ బిజెపి చైర్మన్‌ను ఎన్నుకుంటారని ఆయన అన్నారు.

## యూరియా పంపిణీ, గూడెం రోడ్డు పనులు పూర్తి చేయాలని తహసిల్దార్ కు వినతి

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్**
మండలంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు మండల కేంద్రంలోనీ అన్ని గ్రామ పంచాయతీల రైతులు కలిసి తక్షణమే యూరియా పంపిణీ చేయాలని, రైతుల కష్టాలను తొలగించాలని తహసిల్దార్ నూతనంగా వచ్చిన వెంకటేశ్వరరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే గూడెం రోడ్డు పనులు వెంటనే మరమ్మతులు చేయాలి గురువారం డిమాండ్ చేశారు.



రెండు నెలలు గడుస్తున్నప్పటికి చింతలమనెపల్లి నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడవక ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు, సకాలంలో పనులు పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గానికి వందే భారత్ రైలు వస్తుంది కానీ గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు రాదా? సమస్యను పరిష్కారం చేయకపోతే పెద్దయెత్తున ఆందోళనలు చేస్తామని రైతులు, నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కోనేరు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వాంకిడి వసతి గృహానికి నూతన భవనం మంజూరు చేయాలని కెవిపిఎస్ డిమాండ్


**వాంకిడి, సెప్టెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహానికి నూతన



భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ, కెవిపిఎస్ (కులవివక్షపై పోరాట సమితి) ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి సజీవన్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ ఈ వసతి గృహం 1991లో నిర్మించబడింది. నేటికి దాదాపు 35 ఏళ్లుగా ఉపయోగంలో ఉన్న ఈ భవనం ప్రస్తుతం మరమ్మతులకూ పనికిరాని స్థితికి చేరింది. పైకప్పులు తడుచిపోగా, గదులలో వర్షం నీరు కురుస్తోంది. విద్యార్థులు భయాందోళనలతో విద్యను కొనసాగిస్తున్నారు. కొన్ని గదుల్లో పాఠాలు చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలిన గదుల్లో విద్యార్థులు ఇరుకుగా జీవిస్తూ చదువు కొనసాగిస్తున్నారు అని అన్నారు.ఈ వసతి గృహంలో ఎస్సీ విద్యార్థులతో పాటు బీసీ వసతి గృహానికి చెందిన విద్యార్థులు కూడా ఉంటున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి, అత్యవసరంగా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన యువకులు

**నేరడిగొండ సెప్టెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్.** బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియోజకవర్గంలో ప్రతి మండలాలలో గ్రామాలలో చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ ని వీడి యువకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఇచ్చోడ మండలంలోని గేర్జన గ్రామానికి చెందిన పెద్ది రవి, కస్తూరి మహేందర్, శ్రీ గద్దె శ్రీకార్ రాకేష్, గుర్రం శివ, ఉమేష్, లకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తూ యువకులు పార్టీ బలపత్యానికి కృషి చేయాలని అన్నారు. రానున్న రోజులలో యువకులదే భవిష్యత్తు ఉంటుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేష్, రవి, మనోహర్, గోవర్ధన్, గంగారం, చంద్రమోహన్,సురేష్,శ్రీధర్,అనిల్, భోజన, దీపక్,శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు చేరిన వారిలో ఉన్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీ రోడ్లపైకి పశువులు వదులుతే గోశాలకు తరలింపు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మున్సిపల్ కార్యాలయంలో



మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై సంచరిస్తున్న పశు వులతో ప్రమాదాలు సంభవిస్తున్నందున జిల్లా కలెక్టర ప్రత్యేకాధికారి జారీ చేసిన ఆదేశాల మేరకు, వాటిని గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల్లోగా యజమానులు తమ పశువులను తోలు కెళ్లాలని ఆ తరువాత రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పశు వులను తిరిగి అప్పగించడం కుదరదని తెలిపారు. కావున పశువులు యజమానులు సహకరించి రోడ్లపై రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**నస్పూర్, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**
35 వ జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు, నస్పూర్ లోని శ్రీ సాదన స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమీ పటేల్ కాలనిలో, గురువారం నిర్వహించినారు. మంచిర్యాల జిల్లా నుంచి, బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీల కి జిల్లా, నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో, శ్రీసాదన స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమి ఛైర్మన్ పెంచాల శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాంచందర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, సదానందం , కిషన్, కుమార్, సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




## సిరికొండలో వైద్య శిబిరం

**- రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్**

**సిరికొండ సెప్టెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్**
ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్ హెచ్ పి, సిహెచ్ఓ మహేష్ స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ ఎన్ ఎస్ పి ఏ) సిరికొండ మండలంలోని గంగ పుత్ర కమ్యూనిటీ హాల్‌లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల స్క్రీనింగ్ పై దృష్టి సాధించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం ఆరోగ్య తనిఖీలు చేయాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జారుబాయి, సుశీల, ఆశ వర్కర్లు జ్యోతి, దైవశీల, రమాదేవి పాల్గొన్నారు.



# ప్రపంచ వెదురు దినోత్సవము

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ఇచ్చోడలో స్థానిక శ్రీ లక్ష్మీ రాజరాజేశ్వర బాంబు అండ్ బల్లిస్ మర్చంట్ షాప్ దగ్గర గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘము రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్ పాల్గొని వెదురుకు పూజలు



చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవిలో నుండి వెదురు బొంగులను తెచ్చుకొని కులవృత్తి చేసే మా మేదరులకు ప్లాస్టిక్ రంగము వచ్చి కులవృత్తి కనుమరుగైందని కులవృత్తి అల్లికలకు గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్నారని వాటికి ఆదరణ లభించడం లేదని తెలియజేశారు ప్లాస్టిక్ ని రద్దు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.అదేవిధంగా మేదరులు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక కమిటీ వేసి మేదరులను గిరిజన తెగ లో చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. మేదర కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేదరులకు ఫెడరేషన్ ద్వారా నిధులను మేదర పింఛన్ పేరిట కులవృత్తిదారులకు 6000 పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము.మేదర కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ నందు మేదరి కులంలో మా మేదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాము.జిఓఎంఎస్‌నం 326 ప్రకారం ప్రతి మేదరి కుటుంబానికి ప్రభుత్వం సంవత్సరానికి 2000 పచ్చి వెదురులను అందజేయాలని తెలియజేస్తున్నాం.అంతేకాకుండా మా మేదరి కులంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఇల్లు లేని వారికి గుర్తించి స్థలాలు మంజూరు చేసి ఇండ్ల కోసం ఆర్థిక సహాయాన్ని అందించవలసిందిగా కోరుతున్నాం. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా పై డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి మా మేదర జాతిని ఆదుకోవాలని నరేశ్ కోరారు.

## 150 మంది ఈపీ ఆపరేటర్లకు త్వరలో పదోన్నతులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి కి మరియు ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. వీటివలన సింగరేణి వ్యాప్తంగా సుమారు 150 మంది ఆపరేటర్లు ఈ ప్రమోషన్లు పొందనున్నారు. ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వడానికి అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన



ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ%–%డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సికి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు. అలాగే ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు. ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించారు. ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఈ ఒక్క సారికి ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించడం జరిగింది. దీని ప్రకారం మార్చి 2025 లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వనున్నారు. ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి గా పదోన్నతి కల్పించనున్నారు. అయితే వీరు ప్రాక్టికల్ పరీక్ష మరియు అసెస్‌మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుంది.ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

### భక్తిశ్రద్ధలతో దుర్గా నవరాత్రులు

# జరుపుకోవాలి

**- నవరాత్రి ఉత్సవాలకు పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు - నవరాత్రి ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవు - పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు నిర్వాహక కమిటీ సభ్యులు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ ,సెప్టెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 22వ తారీకు నుండి దుర్గాదేవి మరియు శారదా దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా, శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులచే ఈరోజు స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని మరియు జైనథ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మండప కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన





సమన్వయ సమావేశం లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా శారదాదేవిలు ప్రతిష్టించనున్న మహిళ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ శరన్నవరాత్రులు గతంలో మాదిరిగానే భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో డీజే లకు అనుమతులు ఉండవని స్పష్టం చేశారు. మండపాల నిర్వహణలో నాణ్యమైన వస్తువులను కర్రలను, విద్యుత్ సామాగ్రిని, వినియోగించాలని సూచించారు. వర్షాలు ఉన్న సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు మండపాలలో రాత్రి సమయాలలో వ్యక్తులు నిద్రించేలా చూడాలన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు సెక్టార్లవారిగా, క్లస్టర్ల వారిగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈవ్ టీజింగ్ జరగకుండా పట్టణాల మండపాల వద్ద షీ టీం ద్వారా పర్యవేక్షించడం.మండపాల లోనికి జంతువులు ప్రవేశించకుండా జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ప్రజలు పుకార్లను నమ్మవద్దని సూచించారు. అర్ధరాత్రి వరకు ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా సౌండ్ బాక్సుల ఏర్పాటు చేయకుండా ఉండాలన్నారు. మండప కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో ఉత్సవాల నిర్వహణ జరగాలి.సీసీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి. ప్రజలు సామరస్యతతో ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ జరగాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమాన్లు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు,కె ఫణిదర్, డి సాయినాథ్, ప్రణయ్ కుమార్,ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్లోబల్ విస్తరణ ప్రాజెక్టులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

**బెల్లంపల్లి, సెప్టెంబరు 18, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి గ్లోబల్ పేరుతో దేశ విదేశాల్లో చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సంసిద్ధత తెలియజేసింది. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ గురువారం



ముంబయి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ ఎండీ సత్యేంద్ర కుమార్ సింగ్, సీజీఎం శైలేష్ ఉన్నితన్ లతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. సింగరేణి సంస్థ త్వరలోనే దేశ విదేశాల్లో కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించబోతోంది. ఇప్పటికే సింగరేణి సంస్థకు కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ లభించింది. దేశ విదేశాల్లో కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా అధ్యయనం జరుపుతోంది. కేంద్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి సంబంధించి అందిస్తున్న రాయితీలను వినియోగించుకుంటూ దేశంలో కూడా పెద్ద ఎత్తున కీలక ఖనిజ ఉత్పత్తికి పూనుకోవాలని నిర్ణయించింది. అలాగే పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు,5 వేల మెగావాట్ల సోలార్,థర్మల్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్, మిథనాల్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది అని సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ త్వరలో చేపట్టనున్న భారీ ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనిపై ఎస్బీఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి సానుకూలంగా స్పందించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణికి ప్రధాన ఆర్థిక లావాదేవీల (లీడ్) బ్యాంకుగాను సేవలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ సింగరేణి అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తన సత్తా చాటాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా ఎస్బీఐ సంస్థ సింగరేణితో మంచి అనుబంధం కలిగి ఉందన్నారు.ఎస్బీఐతో దశాబ్దాల బంధం సింగరేణి సంస్థ దశాబ్దాల కాలంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారానే పెద్ద ఎత్తున తన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తోంది. సింగరేణిలో ఉన్న 75 శాతం కార్మికులకు ఎస్బీఐలో నే ఖాతాలు ఉన్నాయి. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్బీఐ సంస్థ ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ విస్తరణ ప్రాజెక్టులలోనూ భాగస్వాములు కావాల్సిందిగా, సహకారం అందించాల్సిందిగా కోరుతూ సీఎండీ ఎన్.బలరామ్ ఎస్బీఐ ఉన్నతాధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

## రాష్ట్రస్థాయి ఓపెన్ రాంకింగ్ క్యారమ్ పోటీలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సీనియర్, జూనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ ఈనెల 26 నుండి 29వ తేదీ వరకు హైదరాబాదులోని ఖైరతాబాద్ లో జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రాజన్న తెలిపారు. ఖైరతాబాద్ లోని ఆనంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పోర్ట్స్ అకాడమీ ఆడిటోరియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పురుషులు, మహిళలు, వెటరన్ పురుషులు, మహిళలకు సింగిల్స్ పోటీలు అలాగే జూనియర్ (అండర్ 18) యూత్ (అండర్ 21)బాలురు, బాలికలకు సింగిల్స్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఈనెల 23వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించాలని వారు కోరారు. వివరాలకు 9440010404 మొబైల్ ను సంప్రదించాలని వారు కోరారు.

### భార్య కాపురానికి రావడం లేదని

# భర్త ఆత్మహత్య

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

భార్య కాపురానికి రావడం లేదని భర్త మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ ఐ చిలుముల కిరణ్ కుమార్ కథనం ప్రకారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ రడగంభాల బస్తీకి చెందిన కుజ్జూర్ కల్పన పెద్ద కుమారుడు పృధ్వీరాజ్ (37) కి 2018 లో తాళ్ళపల్లి సుప్రియ తో వివాహం జరిగిందని తెలిపారు. పృధ్వీరాజ్ నిత్యం మద్యం తాగుతూ గొడవ చేస్తుండేవాడని దీంతో 2025 జూన్ 26న భార్య పుట్టింటికి వెళ్ళిపోయిందన్నారు. అప్పటి నుండి తన భార్య రాకపోవడంతో మద్యానికి బానిసయాడన్నారు. బుధవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పై కప్పు రాడ్ కి సారీ తో ఉరి వేసుకుని ఆత్మ హత్య కు పాల్పడ్డట్టు ఎస్సై తెలిపారు.మృతుని తల్లి కుజ్జూర్ కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.

## క్రీడా విద్యార్థినులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

**నేరడిగొండ సెప్టెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని బుగ్గారం బి గిరిజన ఆశ్రమశాల బాలికలు హ్యాండ్ బాల్ పోటీలకు వెళ్లే ముందు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థిని వసతి ఖర్చుల కొరకు రూ, ఐదువేల రూపాయలను అందజేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సురేందర్ తదితరులు ఉన్నారు.